RNI No. APNEL 18 DATED: 1990 14-12-1990 శుక్రవారం రు. 1.50 ఉ

జిల్లారైతు

కలర్ ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్-నెల్లూరు
ఫోన్ : 23649

సంపుటి: 31 సంచిక 50 స్థాపకులు: నెల్లూరు పెంచల రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

చెన్నా రెడ్డి దిగిపోతున్నాడు-వెంగళరావు ఎక్కనన్నాడు

రాష్ట్రపతిపాలన శ్రేయమని సూచన?

ఉదుమురుమి మంగళంపాడ పటిపట్లు. పాలసి కత్తిపోట్లు చెన్నా రెడ్డి పదవికి అయువు తీసేశాయి. అరిషావర్గం నిరాదరణము. అసమ్మతివర్గం ఆందోళనను వేర్పాటు తప్పించుకొని ఏకాభిప్రాయం పదనుంచి సిగ్నల్ కాకముందే. అనంతరం కాకుండా గవర్నరుకి రాజీనామా సమర్పించాలని ఆయన 12 తేది నిర్ణయించుకున్నాడు. అయితే, అసలే తమను అనుమానాస్పద దృక్కులతో చీకిస్తున్న అధిష్ఠానవర్గం, ఈ దర్శకత్వంలో మరింత అసంతృప్తి రెచ్చగొట్టినన్న పుకారుతో గౌరవనీయమైన చెన్నా రెడ్డి సంభాషణను తిప్పి నాయుడుకి రెచ్చిందుగాని. దిగిపోయినుండి-రాజీ దిగజారిందని అసమ్మతి నాయకులు ప్రచారంచేసుకొనే వీలు కలిగేసి; పైపెచ్చు రద్దుపర్వ ప్రభుత్వ స్థాపనలో చెన్నా రెడ్డి మాటకు విలువుండేది కాదు రద్దుకు వాసు ఎంపికలో గౌరవనీయమైన చెన్నా రెడ్డి సంభాషణను రిందారట పైపెచ్చు, కనీసం మారుమాటలైన పాటు, రాష్ట్రంలో రాష్ట్రపతిపాలనవిధించమనిహాడా ఆయన రాజీనామా సూచించారట. కొత్తనాయకుడిగా ఎవరిని నియమించినా తేయగలిగిగడేలేదని, రాష్ట్రపతి పాలనద్వారా కఠినరర్యణతీసుకొని అన్ని రకాల అసాంఘిక శక్తులను నిర్దాక్షిణ్యంగా అణచివేయనిదే రాష్ట్రంలో శాంతిభద్రతలు స్థాపన అసాధ్యమని శ్రీ వెంగళరావు అభిప్రాయపడుతున్నారు.

కేంద్ర నాయకత్వం ఈ సూచనను ఎంతవరకు పాటిస్తుందో ఎవరికీ తెలియదు. ముఖ్యమంత్రిత్వాన్ని అశిస్తున్న ఒకరిద్దరు తప్ప, అధికశాతం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు



నిష్క్రమణ



ఆదృష్టం ఎట్లున్నదో?

ముఖ్యమంత్రిత్వపు అభ్యర్థులుగా జనార్దనరెడ్డి-స్పీకరు రామచంద్రారెడ్డి పేర్ల పరిశీలన?

వివి నింపెట్టుకొన్న ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నా రెడ్డిగారు మతకలహాల వల్ల తంగా తుర్పీ దిగక తప్పలేదు రిల్లి చెన్నా రెడ్డి వర్గీయులలోనే వ్యక్తమౌతుంది. ఆయన తనరాజీనామా నిర్ణయాన్ని రాజీవ్ గాంధీ చెప్పవేసి గౌరవం దులిపేసుకున్నాడు.

పదవి పరిత్యాగం తప్పనిపరిస్థితులలోనూ అసమ్మతివర్గంకంటే తనది పైచేయి అని నిరూపించుకోవడానికి చెన్నా రెడ్డి ప్రయత్నించి, సఫలీకృతుడైనాడు. కోవరం రిల్లి పెద్దలను తప్పనిసరి! కొత్త ముఖ్యమంత్రివర్గంలో చెన్నా రెడ్డి అనుయాయులకు సముచితస్థానం ఇవ్వవలసివుంటుంది.

18 తేది ఆకాశవాణి ప్రాంతీయ వార్తలలో వచ్చిన తన రాజీనామా వార్తను చెన్నారెడ్డి ఖండించినప్పటికి, రాజీనామా చేయలని మాత్రం చెప్పలేదు నిశ్చయము ఇతను ఆయన సుముఖంగా వున్నా లేకపోయినా, తిగిపోవడం మాత్రం ఖాయం. అది రేపోమాపో (14 తేది) కావచ్చు, లేదా లేవదికి వాయిదా పడవచ్చు. మానసికంగా కూడా ఆయన పదవీ పరిత్యాగానికి సిద్ధమైనారనే పరిస్థితులు తెల్పుతున్నాయి.

ఈ పరిస్థితులలో కొరసుడి ఎంపిక అధిష్ఠానవర్గానికి పెద్దసమస్యే. మత కలహాలు, నక్సలైట్ల విజృంభణలతో పరువు మైపోయిన పార్టీ ప్రతిష్ఠను పునరుద్ధరించే శక్తిసామర్థ్యాలుగల నాయకుడిని వారు అన్వేషించారు. అది అంత సులభసాధ్యమైన విషయంకాదు కల్లోలభరితమైన రాష్ట్రాన్ని దారికి తీసుకొనిరానిదే, పార్టీ విలువ పెరగదు. అంటటి శక్తిసామర్థ్యంవున్న నాయకుడు కనుచూపుమేరలో కన్పించడంలేదు. చెన్నా రెడ్డిని దించి మరొక నాయకుడ్ని ఇక్కడ్లో కూలేసినంతమాత్రాన మతకలహాలు ఆగిపోతాయని, నక్సలైట్లు శాంతిప్రియులౌతారని అనుకోవడంభ్రమ. నాయకత్వం మార్పు తర్వాత కూడా పరిస్థితిలో మార్పురాకుండే, పార్టీ ఇమేజ్ దిగజారిపోతుంది. మధ్యంతర ఎన్నికలు ఏ క్షణానైనా జరిగే అవకాశం వున్న స్థితిలో అది పార్టీకి ఆత్మహత్యా సదృశమైన నిర్ణయమౌతుంది.

ఈ పరిణామాలను అర్థంచేసుకోగల్గిన అనుభవజ్ఞులైనందువల్లనే శ్రీ జలగం వెంగళరావు మాదిన నాయకులు కాత్కాల తీసుకోవడానికి విరాకరించినట్లు తెలుస్తున్నది. కారణాలు ఎంపికలో జాగంగా పడవి స్వీకరించమని రాజీవ్‌గాంధీ కూడా అయితే, వెంగళరావు అంతకు నిరాకరించడానికి కారణాలు ఏమిటి? ఆయన ఆరోగ్యం సహకరించకపోవడమా? లేక ఇంకా ఏమైనా ఉన్నాయా? ఆయన ఆరోగ్యం సహకరించకపోవడమే అయితే,

మైపాడు తీర విహారయాత్రలను ప్రభుత్వం నిషేధించ లేదా?

మైపాడు బీచ్‌లో ఏదో మృత్యుపిశాచి తిష్టవేసినట్లుంది. అలలమాటున పొంచి, అమాయకంగా లోపలకు దిగుచున్న అల్లాగ్ని లను అమాంతం కబళించి వేస్తున్నది. గత ఒకటి రెండేళ్ళుగా ఎందరు ఈ మృత్యు పిశాచి బారిన బలైపోయారో లెక్కలేదు. మొన్న 10 తేది కూడా ఇద్దరు నెల్లూరు యువకులు ఇదే ప్రదేశంలో సజీవ జల సమాధి చెందారు.

సముద్రస్నానం చేయాలనే కోరికతో నెల్లూరునుండి ఏడుగురు యువకులు 10 తేది ఉదయం మైపాడుకు వెళ్ళారట. అందరూ అలల్లోకి దిగి స్నానం చేస్తుండి వారు. ఇంతలోగా ఏమి జరిగిందో ఏమో కాని వారిలో ఇద్దరిని సముద్రుడు తన లోనికు లాగేసుకున్నాడు. అలలం మొగ్గల్లో వున్నవారు, ఒడ్డున నిలబడి వున్నవారు ఏమి జరుగుతున్నదీ ఊహించే లోగానే ఆ ఇద్దరు యువకులు - ఎర్రి ద్వారకానాథరెడ్డి (28), సత్తా ప్రేమ చంద్ (28) అలలమాటున మాయమై పోయారట. వతిమా మిత్రబృందం ఈ పరిణామం గమనించి పెద్దగా కేకలుపెట్టి, చుట్టుపక్కల వాళ్లను రప్పించి, వారిని రక్షించే ప్రయత్నం చేసిందట. కాని, అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయింది. వాళ్లు అతి ప్రయత్నంమీద ప్రేమచంద్ శవాన్నిమాత్రం వెలికి తీయగల్గారు. ద్వారకనాథరెడ్డి శవం మరురోజు ఉదయం ఒడ్డుకు కొట్టుకొని వచ్చింది.

వీరిద్దరు నెల్లూరు బాలాజీనగర్ వాస్తవ్యులే. ద్వారకనాథరెడ్డి తండ్రి ఎర్రి నాగిరెడ్డి కావలిలోని కాపురస్తుడు; ప్రేమచంద్ తండ్రి నాగేశ్వరరావు ఒంగోలులో హెల్త్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆ రెండు కుటుంబాలూ శోకసముద్రంలో మునిగిపోయివున్నాయి.

మైపాడు తీరంలో ఈ మృత్యు విలయం ఎంత కాలం కొనసాగడానికి అధికారులు అనుమతిస్తారో అర్థంకావడంలేదు. ఆ కృ తీరంలో ఏదో లోపం వుంది. అది విహార యాత్రలకు తగినప్రదేశంకాదని ఇప్పటికే చాలాసార్లు నిరూపణైంది. ఈ ఒకటి రెండు సంవత్సరాలలోనే పదిమంది వరకు ప్రాణాలు పోగొట్టుకున్నారు.

జిల్లావార్తలు

అయినా అధికారులెవరూ తగినజాగ్రత్తలు తీసుకోవడంలేదు. ఆ తీరంలో సముద్రస్నానం ప్రమాదకరమని హెచ్చరిక చేయడంలేదు కనీసం అక్కడొక బోర్డుకూడా తగిలించలేదు. వారెందుకు అంత నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారో అర్థంకావడంలేదు.

సముద్ర శాస్త్రంలో నిష్ణాతులైనవారి చేత మైనా తీసుకొనివచ్చి, అలలమాటున పొంచివున్న ప్రమాదకర విషయంఏమిటో కనిపెట్టి. దాన్ని సరిదిద్దేవరకు మైపాడు తీరంలో విహార యాత్రలను పూర్తిగా నిషేధించడం అవసరం. లేకుంటే తెలిసో తెలియకో సముద్రస్నానానికివెళ్ళే అమాయకులు అన్యాయమైపోతారు.

కావలి దోపిడీలు

కావలిలో మళ్ళీ దోపిడీదొంగలుబెడద పెరిగిపోయింది. మొన్న 11 తేది తెల్లవారుజామున 8 గంటలప్పుడు పాతటౌనులో దుర్గం విశ్వనాథం అనే గృహస్తుని ఇంటిపై దాడిచేశారట. బయుగుట బంది పోట్లు వీధితలుపు బద్దలుచేసి, లోపలకు దూకి, ఇంట్లో నిద్రపోతుండిన వాళ్ళను బెదిరించి, రాళ్లు కొట్టి సరకుతో బాటి వంటిమీదవున్న నగలన్నీ వల్చుకొనిపోయారట.

ఈ బందిపోట్లు మొదట సంతులబుష బిద్దలు చేయడానికి ప్రయత్నించారట; అది అలివికాకపోయేసరికి ముందు తలుపు పగులగొట్టారు. అక్కడికి చుట్టుప్రక్కల వాళ్ళు వస్తే బెదరగొట్టడానికి వాకిటముందు రాళ్ళగుట్ట పోసుకొని, ఇద్దరు కావలా నిలబడ్డారట. వెనుకగదిలో నిద్రపోతుండిన విశ్వనాథం కుమారుడు సుబ్బరామశాస్త్రి

—కారవ 6వ పేజీలో

పినాకినీ తీరం

ఇద్దరే మిగిలారు!

భారత రాజకీయాకాశం - ను చి ఒక తార రాలిపోయింది. ఒకనాడు రాజకీయాలలో దేదీప్యంగా వెలిగి ఇటీవల తెరమరుగైన శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పండు రాలి పోయింది తొంభైఏళ్ళ వయస్సులో 1 తేది కన్నుమూసింది.

విజయలక్ష్మి పండిట్ అంటే కుర్ర వారు కాంగ్రెస్ వాదులకు అంతగా తెలియకపోవచ్చు సరోజినీనాయుడు గారి వలె ప్రఖ్యాతురాలుకాకపోవచ్చుగాని, ఒక విధంగా ఆమెకంటే ఈమె విశ్వవిఖ్యాతి పొందిందేమోననిపిస్తుంది. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ 1937 లోనే ఉత్తర ప్రదేశ్‌లో మంత్రిఅయింది; తొలి మహిళా మంత్రి ఆమె ఐక్యరాజ్యసమితి తొలి భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిందామె ఐక్యరాజ్యసమితి అధ్యక్షురాలైన మొట్టమొదటి మహిళ ఆమె. బహుశా రాయబారియైన ప్రథమ మహిళ కూడా ఆమేనేమో— అమెరికాలో భారత రాయబారిగా పనిచేసింది. మహారాష్ట్ర గవర్నరు పదవిని నిర్వహించింది. ఇన్ని పెద్దపెద్ద పదవులు అధిష్టించిన భారతీయ మహిళ వేరొకరెవరున్నారు? ప్రధాని నెహ్రూకు చెల్లెలైనందువల్ల ఆమెకు ఈ పదవులు రాలేదు; స్వాతంత్ర్య పోరాటంలో, దేశ సేవలో ముందున్నది; అధిష్టించిన పదవులకు అర్హురాలనిపించుకున్నది.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తన తాజా రేఖాచిత్రాల సంకలనకావ్యం ''శతాంక రేఖలు''లో ''నెల్లూరు కాంగ్రెస్ శతాబ్ది ఉత్సవములో నేను 1987వ సంవత్సరములో మంత్రినైనావంది అన్నాను— కాంగ్రెస్ అధ్యక్షులైన రాజీవ్‌గాంధీతో. విస్మ



దివంగతురాలైన
విజయలక్ష్మి పండిట్

యానందముతో మందస్మితము చేస్తూ ఏబది సంవత్సరముల క్రిందటనా?'' అన్నాడు.

''50 సంవత్సరాల మంత్రిత్వ విశ

—కారవ 6వ పేజీలో

... శ్రద్ధాంజలి



మాకు మార్గదర్శి, మమ్మల్నింతవాళ్ళనుచేసిన పూజనీయుడు,

దొడ్ల నారపరెడ్డిగారు

గూడూరు

మమ్ము దుఃఖసాగరమున ముంచి స్వర్గస్థులైనారు.

వారులేని లోటు తీర్చలేనిది, ఎన్నటికీ మరువలేని ఆ పూజనీయునికి

మా ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కుమార్తెలు - అల్లుళ్ళు

డా॥ ఎన్. ఆర్. సాయికుమార్ MD - డా॥ ఎన్. ఉషాకిరణ్

యం. రవీంద్రనాథ్ రెడ్డి MBA (USA) - యం. శోభ BA

మనుమళ్ళు - మనుమరాళ్ళు

సి. అభినయ్, ఎన్. మిధ్య, ఎన్. డింపిల్, యం. నిషాంత్

బావమరుదులు - వారి కుటుంబం

టి. శివరామరెడ్డి - హైమవతి

టి. రాధాకృష్ణారెడ్డి BE - జయశ్రీ

టి. శాలిని, టి. సౌమ్య

జమీన్‌రైతు

ఆందోళనకరం

రాష్ట్రం పరిస్థితి ఆందోళనకరంగా వుంది. ఒకవైపు రాజధాని నగరం మతమౌఢ్యంతో తగలబడిపోతున్నది. మరోవైపు తెలంగాణా జిల్లాల్లో నక్సలైట్లమాట శాసనంగా చెలామణి అయిపోతున్నది. ఒకవిధంగా చెప్పాలంటే ముఖ్యంగా తెలంగాణా ప్రాంతమంతా ఒక పంజాబో, ఒక కాశ్మీరో, ఒక అస్సామోగా అరాచకంగా వుందనిపిస్తుంది.

హైదరాబాదు నగరంలో మతమౌఢ్యంతో జరుగుతున్న మారణకాండ పంతసంవత్సరాల తీవల జరగలేదంటున్నారు. గతంలో పాతనగరానికే పరిమితమైవుంటుండిన మతకలహాలు ఈసారి కొత్త నగరానికేకాదు, రంగారెడ్డిజిల్లాలోనిఇతరపై మున్సిపల్ గ్రామాలకుసైతం వ్యాపించాయి. స్త్రీలు పిల్లలు యువకులు వృద్ధులనే తేడాలేదు; దయాదాక్షిణ్యం అసలేలేవు; మానవత మమకారాలు మొదలేలేవు కనపడిన వారిని కనపడినట్లు నరికివేయడమే; ఇండ్లను దగ్ధంగావించడమే; దోపిడి చేయడమే. కర్ఫ్యూపాటికి కర్ఫ్యూ, పోలిస్ పాటికి పోలిస్, సైన్యం పాటికి సైన్యం. ఈ హత్యలు దహనాలు దోపిడీలు నిరాఘాటంగా జరిగిపోతున్నాయి. హాహాకారాలుఆర్తనాదాలతో హైదరాబాదు నగరం ప్రతిధ్వనించిపోతున్నది; ప్రజలు ప్రాణాలు పిడికిట్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ బ్రతుకులు వెళ్ళదోస్తున్నారు.

హైదరాబాదునగరంలో మతకలహాలు కొత్తకాదు. 1978 లో డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిత్వంలోనే రమీజాబీపై అత్యాచారం జరిగిందని మత జ్వాల గుప్పుమన్నది; అప్పుడూ కర్ఫ్యూ విధించబడింది; కాని కొద్దిరోజులే. తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా మతఘర్షణలు తప్పలేదు; దాదాపు ఇరవై మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. అదేమి గ్రహచారమో చెన్నారెడ్డి ముఖ్యమంత్రి అయ్యేసరికి మళ్ళీ మత మారణకాండ ప్రత్యక్షం! ఒక్కసారికాదు. రెండుసార్లు. రెండుసార్లుకూడా అయోధ్య ప్రతిధ్వనిగా, ప్రతీకారంగానే సంభవించడం గమనార్హం. రెండుసార్లు కలిసి ఎన్ని అమాయక ప్రాణాలు హరీ అన్నాయో చెప్పలేము; సంవత్సరం దాటని పసిబిడ్డ కూడా మతోన్మాదుల కరవాలానికి బలి అయిందంటే, మనుషులు ఎంతగా దానవులుగా మారిపోయారో విదితమవుతుంది. చివరకు పోలిస్ అసిస్టెంటు కమీషనర్ కూడా తన క్రింది కానిస్టేబిల్ రివాల్వర్ గుండుకు దారుణంగా బలి అయ్యాడంటే, మతానలం ఎంతలోతుగా ప్రాకిందో వూహించుకోవచ్చు. జంటనగరాలలో మతోన్మాదపు చిచ్చు ఇంకా చల్లారలేదు.

రాజకీయపార్టీలు, నాయకులు అందరూకలసి సమైక్యకృషితో ఈ మతకార్చిచ్చును ఆర్పవలసిందిపోయి, రాజకీయంచేయడం ఘోరం; క్షమించరానినేరం. ఈ కల్లోలాలను అరికట్టడంలో, ఎదుర్కోవడంలో చెన్నారెడ్డి ప్రభుత్వం విఫలమైవుండవచ్చు; ప్రారంభంలో వుదాసీనవైఖరి నవలంబించివుండవచ్చు. కాని ఈ విషమసమయంలో ప్రాధాన్యత వహించవలసింది అదికాదు; మతోన్మాదులనుండి ప్రజల ప్రాణ మాన విత్తాలను వుద్రేకాలను సమయింపజేసి, మతచిచ్చును చల్లార్చి, ప్రశాంత వాతావరణం నెలకొల్పి ఆ పిమ్మట ప్రభుత్వ విఫలత సమస్యను చేపట్టడం బాధ్యతగలవారు చేయవలసినపని. కాని మన రాజకీయనాయకులు ఆ బాధ్యతను విస్మరించారు; వూరు తగులబడుతుండేరాజకీయదోపిడికి పాల్పడుతున్నారు! ప్రభుత్వ విఫలతసంగతి అటుంచిరే, కనీవిని ఎరుగని ఈ ఘోరకలికి ఎవరిని నిందించడం? పాతబస్తీలో సంఘటనలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచేత దర్యాప్తు జరిపించమని బి.జె.పి కోరుతుండగా; పాతనగరం వెలుపల జరిగిన హత్యాకాండపై సుప్రీంకోర్టు జడ్జిచేత విచారణ జరిపించమని ఒవైసీ పిటిషన్ దేస్తున్నారు. దీనినిబట్టే ఏమి అర్థమవుతుంది?

హైదరాబాదు నగరము, పరిసరప్రాంతాలు ఈ విధంగా మతజ్వాలలతో దహించుకొనిపోతుండే, కర్ఫ్యూ వేదనతో ప్రజలు అల్లాడుతుంటే బి.జె.పి. నగరంలో బంద్ జరిపింది. నెత్తికట్టి పోలిస్ స్టేషనును ముట్టడించిన నక్సలైట్లపై కాల్పులు జరిపినందుకు నిరసనగా నక్సలైట్లు తెలంగాణా తొమ్మిదిజిల్లాలలో బంద్ పేరుతో విధ్వంసకాండకు పూనుకున్నారు. వీరి ఆందోళనకు ఇదా సమయం? వీరు దేశభక్తులా? ప్రజాహితులా? ప్రజలేగ్రహించాలి! మతమహమ్మారి నుండి జంటనగరాలను, నక్సలైట్ల ప్రాబల్యంనుండి తెలంగాణాజిల్లాలను కాపాడుటకు శాశ్వతచర్యలు చేపట్టబడాలి!

జమీన్‌రైతు

13-12-1940

16 పేజీలు అణా

నెల్లూరు ముచ్చట్లు

సంస్కృత కళాశాల

వెంకట జానకిరామిరెడ్డికి ఇవ్వతం లేకున్న ఉపాధ్యాయ పదవి ఆ తమ్ము డుమారం అణగిపోయిన కర్యాత నేడు మనమువృద్ధునుకున్న ఇంగువ కృష్ణయ్య గారి బంధువుకే లభ్యమైంది. ఇపుడు జానకిరామరెడ్డిగారు ఉచితంగా సేవ చేస్తానంటున్నారు కళాశాలకు ఉచిత సేవకూడా వద్దేమో?

పువ్వులు-రాళ్ళు

రైలుకు పోయినవాళ్ళు, పోతున్న వాళ్ళ నెత్తిన పువ్వులు జల్లకుండే మానిండి రాళ్ళన్నా విసరకుండా వుంటారా? స్వయంగా చేయలేరు. చేసే వాండ్లను చూచి ఓర్వలేరు. ఇది లోక సహజమే

రామయ్య నెల్లూరులోనే

వెన్నెలకంటి రాఘవయ్యగారు 28 తేదీ నెల్లూరులో సత్యాగ్రహం జరిపెదరు జిల్లాలో వారికి అప్పగించబడిన పదవుల పని అత్రము రాష్ట్రీయ మహాసభ ఇచ్చినారు

జిల్లా రైతుసంఘ ప్రెసిడెంటు

కోదండరామిరెడ్డిగారు జైలుకు పోగా జిల్లా రైతుసంఘాధ్యక్షునిగా డి.వి. రామిరెడ్డి (జి బో మెంబరు) గారిని కార్యానిర్వాహకునిగా నియమించి పోయారు.

విశ్వమోహిని

నెల్లూరులో ఈ చిత్రం ఇంకా వుంది.

50 ఏళ్ల క్రితం ఈ వారం

ఇంకా రూపొందని పసిబిడ్డలంతా దర్శనది తెలుగు చిత్రం పత్రికనుండి దోహదమివ్వండి.

వెంకటగిరి ఉపాధ్యాయిని

పిల్లకాయలు షణ్ముగంగారి ఊరేగింపులో పాల్గొన్నారని అచెందెన్ని తేటుహుక్కుచేసిన శేషమ్మగారు రాజాగారి నాటకసంఘంవారి వార్షికోత్సవ ఊరేగింపుతో గూడా తన పిల్లలతో తానూ ఊరేగింది. జిల్లాబోర్డుగారూ! ఈ శేషమ్మగారి ఊరేగింపేదో పీకవాన అర్థమైందా?

జగదేవిపేట

ఈ పంచాయితీలో పేద గుంటలు వర్గీకరణ పరీక్ష దుర్గంధ భూయిష్టంగా వున్నవని ముఖ్యంగా దళ్ళరాలతో గాలి పీల్చే వారందరూ అంటున్నా రూజే. పంచాయితీ బోర్డు ఏమి టుందో, హెల్త్ డిపార్టుమెంటు ఏంచేసుందో?

ఏ బాబా అయితేనేమి?

గుండ్లపల్లి బాలసాహసంఘకూటంలో రామాజాజిగారి ధనము సభయాన హరనాథ బాబాగారి పటం పెట్టారని యుండూరు సాహెబ్‌గారు మండిపడ్డా రట అద్వైత శిఖరమెక్కడానికి ఏ బాబా చెయ్యి బట్టుకుంటే ఏమయ్యా చెప్తురు?

ఇది అందమా?

జంగిలీరు ఆఫీసులో ఒక గుమాస్తా లంచానికి అయిదురూపాయల నోటు పోస్టులో పంపితే రైవలకాడు ఇది గంగలీరుగారికే చొరకీదట కాని ఇంకా ఆ గుమాస్తాను వెలికించిన పాపానపోలేదు.

బహిష్కరణ

విశ్వకర్మ ఉలిమకు సుబ్రహ్మణ్య రారి వివాహచేసుకున్నారని సంఘమేమో కండ్లుకుము తున్నదట బ్రాహ్మణ జాతితోనూడ విజ్ఞానంతో పోటీ చేయాలనుకున్న ఈ విశ్వబ్రాహ్మణ సంఘం ఈ కటు రసాన్ని పరిహరిస్తే మంచిది.

ప్రజల ఎదుట ఉరితీస్తే మేలు

అవినీతిపరులైన ఉద్యోగులను ఉరితీసినా పాపంలేదని గతవారం (7 తేది) చేసిన వ్యాఖ్య నన్ను బాగా కలవరపెట్టింది. అదికూడా ప్రజల సమక్షంలో జరిగితే బాగుంటుందని నా అభిప్రాయం. రాజకీయ నాయకులు ఉద్యోగులను పీడించుకొని తినడం ఎప్పుడైతే ప్రారంభమైందో, అనాడే నాశనమైపోయింది ఇంజనీరింగ్ శాఖ. అది పిడబ్ల్యుడి కానివ్వండి, పంచాయతిరాజ్ కానివ్వండి, మరొకటి మరొకటి కానివ్వండి మేము ఉద్యోగాలు చేసే రోజులలో ఈ రాజకీయ దోపిడీలేదు. పైగా మేము వాళ్ళ ఇళ్ళలో భోజనాలు చేసేవాళ్ళం. ఎవ్వరూ చేయిచాపేవారు కాదు. లంచాలసొమ్ములో భాగం తినడాన్ని నీచంగా పరిగణించేవారు. త్వరగా పని చేయమనిమాత్రం మాపై వత్తిడితెచ్చేవారు. మేమూ ఆనందంగా పనిచేసేవాళ్ళం. ఇప్పుడు కాంట్రాక్టు అగ్రిమెంట్ కావడమే ఆలస్యం- పర్సంటేజీలకోసం ప్రాకులాడుతున్నారు. రాజకీయ పైరవీకారులు ఆఫీసులపై పడి పీక్కుని తింటున్నారు. నెలసరి మామూళ్ళు కుదుర్చుకుంటున్నారు. ఛీ, ఛీ, వినలేకుండావున్నాం!

నెల్లూరు —త్వరకవి

జనవాణి

ఎముకల డాక్టర్లకు చేతినిండా పని

నెల్లూరు రోడ్ల దుస్థితిమీద పిడు ఎంత వ్రాసినా, ప్రజలు ఎంత మొత్తుకున్నా చెవిటిముందు శంఖూదినట్లేవుంది. రామలింగాపురం మెయిన్‌రోడ్డు ఎన్నివెంలను తో మోకాలిలోతు బురదతో నిండిపోయివుంది. ఎక్కడ గుంటో, ఎక్కడ మిట్టో తెలియక వర్షంలో కాళ్ళు చేతులు విరగగొట్టుకుంటున్నారు. ఎముకల డాక్టర్లకు చేతినిండా పని దొరుకుతున్నది. శర్మిష్ఠగారు ఒక్కసారైనా ఆ రోడ్డు అందం దర్శించకూడదా?

-ఒక బాధితుడు

నాగరాజు

నవంబరు 17 తేది సంచికలోని కేసరి ముచ్చట్లలో అనాటి ఆంధ్రనాటక కళాకారం గురించి వ్రాస్తూ, నాగరాజుగారి ప్రస్తావన చేశారు. ఆయన మహమ్మతీయుండైనను అద్భుతంగా వారి శైలిలోనే మాట్లాడేవారని, వరుహాస్యం గొల్పేటట్లు నటించే వారని ఈ నాగరాజు పూర్తి పేరు-నాగరాజు వ్రాశారు.

—కొరవ రివ పేటలో

ఏ కంపెనీదైనా బ్లాక్ & వైట్ టీ.వి కి సరిక్రొత్త టీ వి



డిజిటల్ 9000

కలర్ టీ.వి., కోర్‌మాడల్

(తోషిబా జపాన్ ఛేసిస్)

రూ. 8700/- కే పొందండి

డిజిటల్ డేటా కార్పొరేషన్

శివాలయం ఎదురుగా, మూలపేట

నెల్లూరు-524 003 ఫోన్ : 25725

ఒకసారి ఫోన్ చేస్తే మేమేవచ్చి ఫ్రీ డెమాన్‌స్ట్రేషన్ ఇస్తాము.

Repairs & Perfect Service of all types of Video Decks.

సిపిఐ హక్కు భుక్తమైపోయిన నెల్లూరు అర్బన్ బ్యాంకు!

పెట్టుబడిదారీ దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాడుతామని చెప్పుకునే కమ్యూనిస్టు పార్టీ ఒకప్పుడు ఎంతో ఆదర్శవంతంగా ఉండేది. ఆ పార్టీ నుంచి ఒక సంస్థ ఏర్పడిందంటే ఆ సంస్థ ఏకోన్ముఖంగా ముందుకు సాగుతుందని ప్రజలు విశ్వసించేవారు. కాని ఇప్పుడు ఆ పార్టీ నుంచి ఏర్పడిన ఏ సంస్థ అయినా ఆ పార్టీ ఆదర్శాలకు తిలోదకాలిచ్చి, అవినీతి, అక్రమాలకు పాల్పడుతోందనడానికి నెల్లూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఒక తాజా ఉదాహరణ.

ఈ బ్యాంకు పాలక వర్గానికి ఇటీవల ఎన్నికలో సి పి ఐ. నాయకత్వంలోని బృందమే నాలుగవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. పాత అధ్యాయానికి స్వస్తి పలికి కొత్త అధ్యాయం ప్రారంభమైన తర్వాత ఈ బ్యాంకుకు అధ్యక్షులైన తొలివ్యక్తి శ్రీ వి. అనంతరామయ్య. తదుపరి వరుసగా వ్యవస్థీయ అంగిల సుబ్బరామయ్య, జె. వి. యస్ అమరనాథ్, ఇప్పుడు శ్రీ కె. వి. రమణయ్య.

8 తేది ఎన్నికైనవారు- కె వి రమణయ్య అధ్యక్షులు; శ్రీమతి కె గిరిజ ఉపాధ్యక్షులు; యం. రామవంరెడ్డయ్య, వి. రామారావు, వి. మక్కంటిరావు, ఆరిగెల నాగేశ్వరరావు, షేక్ అహమ్మద్ బాష, ఆరవ ఈశ్వరయ్య, పిల్లవేటి శంకరయ్య, వేగూరు పురుషోత్తం, తుపాకుల సుబ్రహ్మణ్యం, తోటవల్లి వీరయ్య- డైరెక్టర్లు.

నెల్లూరులో సూరేకుంటలో సహకార సంస్థ ప్రమోటెడ్ బిల్డర్స్ లిమిటెడ్. సూరేకుంటలోనేనాయనేగాని ఎదురుగా లేదు గుడిలేకుండా, వున్నట్లు తెలియకుండా కొద్ది మందికే పరిమితమైన సంస్థ అది. శ్రీమతి కె గిరిజ ఉపాధ్యక్షులు; యం. రామవంరెడ్డయ్య, వి. రామారావు, వి. మక్కంటిరావు, ఆరిగెల నాగేశ్వరరావు, షేక్ అహమ్మద్ బాష, ఆరవ ఈశ్వరయ్య, పిల్లవేటి శంకరయ్య, వేగూరు పురుషోత్తం, తుపాకుల సుబ్రహ్మణ్యం, తోటవల్లి వీరయ్య- డైరెక్టర్లు.



కొత్త అధ్యక్షులు
కె వి. రమణయ్య

రేవతి అర్బన్ బ్యాంకు మార్చి 1917 లోనే ప్రారంభించబడింది. అటుపై కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులకంటే వయసులో ఆంటా విస్తరించిన పెద్ద సహకార వ్యవస్థ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు స్థాపించింది 1918 లో. కాని నెల్లూరు కోఆపరేటివ్ బ్యాంకు ఎన్ వరసింహారావు, గంప్రకోట సంజీవరావు, వేగూరు వెంకటయ్య, ఆర్ యల్. నరసింహారెడ్డి, పర్వతనేని వీరయ్య చౌదరి వంటి ప్రముఖ కాంగ్రెస్ నాయకుల కృషి వల్ల 1959 లో శ్రీ కె. వి. రమణయ్య స్థానం సంపాదించుకున్నాడు. క్రమంగా ఆది పూర్తిగా ఆ పార్టీకి ఆధీనమైపోయింది. బ్యాంకు సి పి ఐ వారి హస్తగతమయ్యే పరిస్థితి తిరిగిపోయింది. ఆటుపోట్లు మాత్రమే ఆటుపోటులకి శ్రీ అమరనాథ్ అధ్యక్షత ఆరంభమయ్యేసరికి కోటిరూపాయలకు పెరిగాయి. అంతేగాదు, బ్యాంకుకు సొంత భవనం కూడా లేకుండేది. అల్లుడే అరాంతయినున్న సత్కర్తృత్వం మూటుకట్టుకుపోయింది. అటుపిమ్మట ఆ పార్టీ వారి హస్తగతమయ్యే పరిస్థితి తిరిగిపోయింది. ఈ సూచనలు మాత్రమే అ

నెల్లూరు నుబ్బలిట్లు
విలక్షణుడు

గవర్నర్ రాక రద్దు- రజతోత్సవం వాయిదా

రాష్ట్రగవర్నర్ శ్రీ కృష్ణకాంత్ నెల్లూరుకు రద్దయింది. హైదరాబాద్‌లోని పరిణామాలవల్లనే ఆయన నెల్లూరు రావటంలేదు. ఆయన రాకరద్దుతోనే, విద్యానగర్ అభ్యుదయసమితి రజతోత్సవసభ కూడా వాయిదాపడింది. కాలేజీ వసిష్ఠ తుది పరీక్షలవల్లనే ప్రిన్సిపల్ శ్రీ కాళ్యాస్టాల్‌రెడ్డి తెలియజేస్తున్నారు.

అధ్యక్షత వహించే ఒకానొక కారణాన్ని చెప్పి, ముళ్ళు ఆతిథిగా తప్పుకుని నిర్వహించే అవకాశం చిక్కుతుందేమో చూడాలి!

థర్మల్ స్టేషన్‌పై జవార్డనరెడ్డి హామీ

కృష్ణపట్నం థర్మల్ స్టేషన్‌నిర్మాణం ప్రైవేట్‌రంగంలో అయితే ఉద్యోగావకాశాలు ఎన్నో వస్తాయని విద్యాశాఖామాత్యులు శ్రీ జవార్డనరెడ్డి చెప్పారు.

ఏపూరు జిల్లాలో గ్రామ్యయన, రాజకీయాలపై ఒక సాయంత్రం ఉపన్యాసం ఇవ్వాలని ఆహ్వానించి వెళ్ళిన ఆయన ఈ విషయాన్ని ఆ రాత్రికి రాత్రి ప్రకటించటం ఆశ్చర్యం కలిగించింది.

ముందుగా మెదటిపెట్టినపని ముళ్ళు ముగించి పూర్తిచేయగల్గితేనే మీ జవార్డనరెడ్డి

వెంకటస్వామికి సర్వీస్‌కమిషన్ సభ్యత్వం

మాజీ ముఖ్యమంత్రి వెంకటస్వామి, నెల్లూరు జిల్లావాసి శ్రీ ఎస్. వెంకటస్వామి ఆంధ్ర స్టేట్ సర్వీసెస్ కమిషన్ సభ్యులుగా నియమితులైనారు.

ఏపూరు జిల్లాలో గ్రామ్యయన, రాజకీయాలపై ఒక సాయంత్రం ఉపన్యాసం ఇవ్వాలని ఆహ్వానించి వెళ్ళిన ఆయన ఈ విషయాన్ని ఆ రాత్రికి రాత్రి ప్రకటించటం ఆశ్చర్యం కలిగించింది. ఆయన ఈ విషయాన్ని ఆ రాత్రికి రాత్రి ప్రకటించటం ఆశ్చర్యం కలిగించింది.

ఓంకార్
అకాడమీ ఆఫ్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్
పతివారి మునిసిపల్ హైస్కూలుపక్క,
9/8, నవాబుపేట, నెల్లూరు-3.
AP ఓపన్ యూనివర్సిటీ
ఎంట్రన్స్ కోచింగ్
2వ బ్యాచ్ ప్రారంభం 19-12-90
సమయం 7 A M to 9 A M
గమనిక: ఈకోర్సు చేయువారికి English Speaking కూడా నేర్పబడును. పోస్టల్ కోచింగ్ కలదు.
కరస్పాండెంటు.


సాలిడైర్ టి.వి
కలర్, బ్లాక్ & వైట్
ప్రతిభోత్సోద్యోగులకు
సులభ వాయిదా పద్ధతులలో
అందజేయబడును. వివరములకు
సంప్రదించండి.
కైవల్య ఎలక్ట్రానిక్స్
16/687, ఇందిరాభవన్ రోడ్డు
నెల్లూరు-524 001

ECTV ECTV ECTV ECTV ECTV
ఈసీ కలర్ టీవీ కుళ్ళకు ఫ్రీ ఇంటి చిరకాలం మన్ననలందించి గర్వంక

అభిభూత సేల్స్ & సర్వీస్ ఓనర్
గాయత్రి ఎలక్ట్రానిక్స్
(FULLY EQUIPPED SERVICE CENTRE),
కుఅలా, ట్రంక్‌రోడ్, ఫోన్: 6273
(ఇండియన్ టైప్ రైటర్స్ ఎదురుగా) నెల్లూరు.
NAVEENA ADS
ECTV ECTV ECTV ECTV ECTV
ప్రభుత్వ ఉద్యోగులకు సులభ వాయిదా పద్ధతిపై లభించును.

'జమీ్ందారైతు'పై పరిశోధనకు డాక్టరేట్


డాక్టరేట్ పొందిన
శ్రీమతి ఆర్. ఎం. సంతోషం

"స్థానిక పత్రికలు- జమీ్ందారైతు ప్రత్యేక వ్యాసం" (A Critique on Zamin Ryot: A Local Weekly in Telugu) అనేఅంశంపై పరిశోధనగ్రంథం సమర్పించి గుంటూరు శ్రీలా మహిళాకళాశాల తెలుగు శ్రీమతి ఆర్. ఎం. సంతోషం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పురస్కారం పొందింది. ఆమె దీనిపై విశ్వవిద్యాలయ పి. జి. సెంటర్ తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ ఎ. గోపీచంద్‌స్వామి నాయుడు పర్యవేక్షణలో 1937-90 వరకు దాదాపు మూడేళ్ళు పరిశోధనజరిపింది. పరిశోధన ప్రారంభించేటప్పుడు సంతోషం కుమారి, పూర్వయి డాక్టరేట్ రేటిక్రాల్వేసరికి శ్రీమతి అయింది. శ్రీమతి సంతోషం భర్తకూడా లో కూడా డిగ్రీ పొందింది.

శ్రీమతి సంతోషం సమాజానికి పత్రికలు, పత్రికారంగంపైన అసక్తి ఉన్నట్లుంది దానికితోడు ఆమెను మాజీ వైస్ చాన్సలర్ కీ. శే. ఎ. ఎ. రెడ్డి, ఆకార్యమర్దుడు సుబ్బారెడ్డిగారలు ప్రోత్సహించారు తన కృతిభక్తాలలోలో శ్రీమతి సంతోషం ఇట్లా వెలిబుచ్చింది— "పత్రికారంగంమీద ఆసక్తి కనబరచిన నాకు స్థానిక పత్రికలపీఠ, ప్రత్యేకించి 'జమీ్ందారైతు' పత్రికపీఠ పరిశోధన చేయమని ప్రోత్సహించడమే కాకుండా అధ్యాయ విభజనను సూచించి నా పరిశోధనకు పునాదులు వేసిన కీ. శే. ఆచార్య జి. ఎ. రెడ్డిగారికి ప్రప్రథమంగా స్మృతిపథాన నా కృతజ్ఞతాంజలి" అర్పించారామె "పరిశోధనలో కలిగే సందేహాలను నివృత్తి చేసి పరిశోధనకు అత్యంతం ఉపకరించిన దక్షిణ గురువర్యులు ఆచార్య మద్దూరు సుబ్బారెడ్డి" వంటి పెద్దలెందరికో తమ కృతజ్ఞతలు తెలిపింది.

మొదటిభాగంలో తెలుగు పత్రికల అవతరణ - వర్గీకరణ, చరిత్ర, ప్రాధాన్య పర్యాయోజనాలు; స్థానిక తెలుగుపత్రికల వర్గీకరణ; కాలానుగుణ వర్గీకరణ. ఈ పీఠికలక్రింద నాలుగు వందల పత్రికలను గూర్చి సంక్షిప్తంగా వ్రాసింది. అందులో ముఖ్యపత్రికలు, భాషా సాహిత్యం వీక్షించే పత్రికలు, రాజకీయ వారపత్రికలు, స్త్రీ పత్రికలు, రాంచపత్రికలు, వైద్య-వ్యాధి పత్రికలు, విద్యా పత్రికలు, న్యాయ-పారిశ్రామిక-వాణిజ్య-వ్యవసాయ పత్రికలు, కుటుంబపత్రికలు, సాంస్కృతిక-కళా పత్రికలు, హాస్యపత్రికలు సినిమా పత్రికలు, ఇతర పత్రికలు; దినపత్రికలు, వారపత్రికలు, పక్షపత్రికలు మాసపత్రికలు, త్రైమాసపత్రికలు అంటూ పత్రికలను వర్గీకరించి వివరించి ప్రతిపత్రికకు ఆమె ఆంధ్రైతు సంపాదకులు రంగీలు ఇచ్చిన వివరాలు ఇచ్చింది. ఆ పత్రిక ఎప్పుడు ప్రారంభమైంది, ఎవరు ప్రారంభించారు, ఎన్ని సంవత్సరాలు నడిచింది, ఎన్ని సంచికలు వెలువడ్డాయి, ఎవరు సంపాదకులు, ఎవరు ప్రచురణకర్తలు, ఎక్కడ ముద్రించారు, ఎన్ని ప్రతులు ముద్రించారు, ఎవరు ఎన్ని ప్రతులు కొనేవారు, ఎవరు ఎన్ని ప్రతులు ఉచితంగా పంప

వెంకటరమణ 70

ఏసీ కండిషన్డ్ డీలక్స్ థియేటర్
నెల్లూరులో త్వరలో చూడండి.
గొప్ప ఇంగ్లీషు చిత్రం
బెన్‌హర్

నెల్లూరు 1వ అదనపు
జి. ము. కోర్టులో
S. C. No. 74/90
Indian Bank, Nellore
Represented by its Branch
Manager .వాది
Vs
K. Yanadaiah & another
.ప్రతివాదులు

To
కె సుబ్బరత్నమ్మ,
D/o యానాదయ్య,
11/161, సంతపేట, నెల్లూరు,
నోటీసు

పై వాజ్యం దావాలో విచారణ అనే తేదీ 31-12-90 తేది ప. గం. 10 గంటలకు పైకోర్టుకు హాజరయి తెలుపు కోవలసింది లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

.కొండూరు శేషారెడ్డి
వాదిగారి వకీలు

అక్షర జ్యోతి స్లోగన్స్
వాల్ పైన్టింగ్స్
గోడలపైన ముద్రించబడి. రేకుల
తయారైయున్నవి వెంటనే తెలిసికొ
న ప్రతిదించండి ఫోన్: 24593
ముని ఆర్ట్సు
సంతపేట-నెల్లూరు.
శిలాఫలకములు-ఫలకములు-బోర్డులు
బ్యానర్లు సినిమా స్లైడ్లు
తయారుచేయువారు

14-44 (రాశి)
పరివిత్తనం
మా వద్ద వున్నవి
కావలసినవారు
ఇసనాక రమణారెడ్డి
అల్లీపురం ఫోన్ 23522.

మిద్దెకొట్టు బాగడుకు
ఇవ్వబడును
చిన్నబజార్ మెయిన్ రోడ్డులో నెల్లూరు ఏజన్సీస్ మిద్దె పై కొట్టు బాడుగకు ఇవ్వబడును వ్యాపారమునకు, ఆఫీసునకు అనుకూలమైన ప్రదేశం.
వివరములకు:
నెల్లూరు ఏజన్సీస్
19/508, చిన్నబజార్, నెల్లూరు
ఫోన్స్: 24892, 26688

1444 (పొడుగునున్న)
వరి విత్తనములు మేలైనవి
దొరుకును.
నూతలపాటి
సుందరరామానాయుడు
పోర్ట్ అమాలా (పోస్టు)
కోవూరు తాలూకా మండలం

పి హాకనీతిరం


(2వ పేజీ కొరవ)

యము ఎ తమంది చెప్పగలరు: మొరార్జీ దేశాయి (బొంబాయి), విజయలక్ష్మి పండిట్ (ఉత్తరప్రదేశ్), నిజలింగప్ప (కర్నాటక), (ఆంధ్ర) (సర్వోదయ) నీ నేను ఆ వ్యక్తి మరిచిపోలేదు. మొదటి ఇద్దరూ ప్రస్తుతము కాంగ్రెస్‌లో లేరు. నేనొక్కడనే పరలో చెప్పగలిగి వది అనే సంతోషముతో బయట కు వచ్చాను'' అని సంతోష సంగ్రహంతో వ్రాసుకున్నారు.

విజయలక్ష్మి పండిట్ కూడా అప్పటికి చనిపోయారు 1987 లో కాంగ్రెస్‌మంత్రులుగా చేసినవారు ఇద్దరే మిగిలారు. శ్రీ మొరార్జీదేశాయి, శ్రీ గోపాలరెడ్డి. చివరకు ఒక్కడినేమిగిలాను అనికూడా వ్రాసుకునే అవకాశంగోపాలరెడ్డిగారికేంలేదు చరిత్ర — ఆయన అదృష్టవంతుడు కాబట్టి!

గోపాలరెడ్డిగారు ఇప్పటికీ వెలువడిన రచనలలో ఎక్కడా చెప్పుకోలేదు కాని, పార్లమెంటు సభ్యులుగా వున్నప్పుడు విజయలక్ష్మిపండిట్ — గోపాలరెడ్డిగారికు సంబంధించి ఒక సంఘటన కూడా వుంది. అప్పుడు ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి గారు. పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఉప నాయకత్వానికి గోపాలరెడ్డి — విజయలక్ష్మి పండిట్ ఇద్దరూ అభ్యర్థులయ్యారు. గోపాలరెడ్డిగారు ప్రధాని అభ్యర్థి, శ్రీమతి పండిట్ వ్యతిరేక అభ్యర్థి. పోటీ తప్పదన్నస్థితిలో గౌరవంగా వుపసంహరించుకున్నదనిపించుకోవడం కోసం లాల్‌బహదూర్ శేఠ అడిగించుకొని విజయలక్ష్మిపండిట్ పోటీనుండి విరమించుకున్నది; గోపాలరెడ్డిగారు నిష్పోటీగా ఉపనాయకులైనారు ఎన్నికతర్వాత గోపాలరెడ్డిగారు మర్యాద పూర్వకంగా విజయలక్ష్మిపండిట్‌ను ఆమె ఇంటివద్ద చూడడం, స్వీట్సు అందించి పోటీని స్పోర్టివ్‌గా తీసుకొని, ఆ సంఘటనను ఇరువురూ మరచిపోవడం జరిగినట్లు జ్ఞాపకం. శ్రీమతి పండిట్ గోపాలరెడ్డిగారిపట్ల దురభిప్రాయపడినట్లులేదుగాని, శాస్త్రిగారిని మాత్రం సాధించింది — అనిర్దయ జంటీ అని ఆయన్ని నిందించింది.

కాంగ్రెస్‌లోని పాతనేతలు ఒకరొకరు కనుమరుగవుతుంటే ఆ పులము కోల్పోతున్నట్లు దిగులు కలుగుతుంది. నావరకు నేను మొరార్జీదేశాయ్, విజయలక్ష్మిపండిట్ వంటి వారిని కాంగ్రెస్ వాదులు కాద అనుకోలేను!



జనవాణి

(8వ పేజీ కొరవ)

సీతాపతిరావు, రంగనాయకులపేటలో స్వంత ఇల్లు కట్టి అప్పట్లో మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలు హెడ్మాష్టర్‌గా పని చేసేవారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వుండేవారు. వారు పలుగురూ స్వర్గస్థులైనారు.

సీతాపతిరావుగారి తండ్రి నాగరాజా సూర్యనారాయణరావు ఆరోజుల్లో చాలా ప్రసిద్ధ న్యాయవాది నెల్లూరు మునిసిపాలిటీకి ప్రప్రథమ చేర్మన్ ఆయనే! సీతాపతిరావుగారి సోదరుడు స్వర్గీయ నాగరాజా పిచ్చిరాజు 1927 లో నెల్లూరులో ఒక గోరక్షణసంస్థ స్థాపించారు. అతర్వాత ఆ సంస్థకు రేబాల పట్టాభిరామరెడ్డిగారు అధ్యక్షులుగా పనిచేశారు. కాలక్రమంలో ఆ సంస్థ అదృశ్యమైపోయింది. వారు పేర్కొన్న ప్రసిద్ధనటుడు స్వర్గీయ సీతాపతిరావుగారు నాకు పెదతండ్రి.

విజయవాడ — ఎన్. ఎస్. శివరావు.

జిల్లావార్తలు

(2వ పేజీ కొరవ)

చల్లగా బయటపడి, పోలీసును పిల్చుకొని వచ్చేసరికి అంతా అయిపోయింది,

కావలి పోలీసులు ఎంత కాలం ప్రజలనిట్లా ఇబ్బందిపెట్టకప్పదెప్పి తమాషా చూస్తారోమరి!

మైపాడు పిడబ్ల్యుడి ఫిర్యాదు

మైపాడు పి డబ్ల్యు డి డి ఇ శ్రీ బాపనయ్య మీద ఫిర్యాదులు పరంపరగా వస్తున్నాయి కరతుమ్మచెట్ల వేలంనుంచి, ఆఫీసులోనే జాపురం వరకు ఆయన చర్యలు ప్రతిదీ అభ్యంతరకరంగానే వున్నట్లున్నాయి.

ఇటువంటి వివాదాస్పదులను వివాద రహిత ప్రాంతాలకు మార్చకూడదా?

★

రాష్ట్రపతిపాలన?

(మొదటిపేజీ కొరవ)

కాంగ్రెస్‌వాదుల ఆశ కూడా రాష్ట్రపతి పాలనపైనే వుంది.

అయితే క్లిష్ట స్థితిలో ప్రభుత్వాన్ని నడిపేసామర్థ్యం కాంగ్రెస్ పార్టీకి లేదన్న అపవాదుపడే ప్రమాదంవున్న కారణంతో, ఢిల్లీ పెద్దలు రాష్ట్రపతి పాలన ప్రతిపాదనపై పెద్దగా ఆసక్తిచూపడంలేదు సుస్థిర ప్రభుత్వస్థాపన ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని నినాదంతో మధ్యంతర ఎన్నికలకు సిద్ధమౌతున్న సమయంలో, ప్రతిపక్షం వారి అపహాస్యానికి గురౌతామన్నభయం వారిలోవుంది.

అందుల్లే నూతన నాయకత్వం ఎవరికి అప్పగించాలనేది ఆలోచన చేస్తున్నారు హైదరాబాదుకు అందుతున్నవార్తలనుబట్టి ఢిల్లీదర్బారులో ఉన్నత విద్యాశాఖ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి, స్పీకర్ శ్రీ పి రామచంద్రారెడ్డి పేర్లు పరిశీలనలో వున్నాయని తెలుస్తున్నది. ఎమ్మేల్యేలు రాష్ట్రే కాంగ్రెస్ శాసనసభ పార్టీ నాయకులుగా ఎంపకూడదన్న విధాన నిర్ణయఫలితంగా, చెన్నారెడ్డిని దింపడానికి రాజీలేనిపోరాటం జరిపిన డాక్టర్ రాజశేఖర్‌రెడ్డితోపాటు ముఖ్యమంత్రిత్వంపై మమకారం పెంచుకున్న శివశంకర్ వంటి నాయకులకూ అవకాశాలు సన్నగిల్లిపోయాయి. పిసిసి అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావుపేరూ పరిశీలనకు వచ్చినప్పటికీ, ఈ క్లిష్టసమయంలో ప్రభుత్వాన్ని నిర్వహించగల సమర్థతతోపాటు, నాయకత్వస్థాయికూడా ఆయనకులేదన్న అభిప్రాయం ఇటు రాష్ట్రకాంగ్రెస్‌వాదుల్లో అటు కేంద్రనాయకంలోనూ వుంది.

అందువల్లనే తుది పరిశీలనకు జనార్దనరెడ్డి, రామచంద్రారెడ్డి పేర్లు మిగిలాయి పీఠంలో జనార్దనరెడ్డి నాయకత్వానికి అన్నివిధాలా అర్హుడు రాజీవ్ వంటివారి ఆగ్రహానికి నిరాదరణకు గురికాకుండే తనసొంతే తాన్ను ఆయన దే. అదృష్టం ఎట్లు వుందోమరి!

★

(5వ పేజీ కొరవ)

దేనిగన్న ది చిన్నపిల్లల ఇవుని రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ రెడ్డిగారి గా కార్య అధ్యక్షుడు శ్రీ గంగారెడ్డిగారు శ్రీ ... పల్లి సుబ్బలక్ష్మి ఉపాధ్యక్షురాలు; ... శ్రీ ... రామనాయుడు కార్యదర్శి ... పల్లి ... సహాయ కార్యదర్శి ... వీరిలో ... రైతాంగ హితానికి ఉద్యమించవలసినవారిలా ఆవ్వానితులే!

అమరజీవి వర్ధంతి

అమరజీవి పొట్టి శ్రీరాములు 38వ వర్ధంతి సభ 15 తేది ఉ 9.30 కు మూలపేట సెంటర్‌లోని విగ్రహంవద్ద జరుగుతుంది. ఇద్దరు మంత్రులు, అవూల శాసన సభ్యుడు, మునిసిపల్ చేర్మన్, కలెక్టరు, ఎస్. పి., జిల్లాజడ్జి ప్రత్యేక ఆహ్వానితులు ఆరిభార పద్ద పరిపాలన ... శ్రీ ... రావు ... రెడ్డి ... సంతోషమే ... పెద్ద ... రావడానికి పేదవారి ...

సిటిమట్టం

సోమశిల	87 4	అ.
,, ప్రాంతం నిల్వ	2010	ఘ
కనిగిరి రిజర్వాయరు	21 4	అ.
సర్వేపల్లి ,,	9 9	అ.
నెల్లూరు చెరువు	15 9	అ
సంగం ఆనకట్టపైన	1 8	అ
నెల్లూరు ఆనకట్టపైన	3 0	అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు 9672 (పుట్టి)	3300.00
,, 9674	3800.00
ఐ. ఆర్. 20	2100.00
సువాసన	2000.00
మొలగొలుకు బియ్యం(70 కి)	326.00

క్రిస్టమస్ పర్వదిన సందర్భముగా
లేటెస్ట్ అండ్ అప్‌డేట్ డిజైన్స్‌లో
సూటింగులు, షర్టింగులు వచ్చివున్నవి.

విమల్ శిల్క్ హౌస్
కాపువీధి ∗ నెల్లూరు-1
డీలర్స్: రేమాండ్స్ · విమల్ · బిన్నీ · జె.సి.టి · గ్వాలియర్

HOUSE FOR SALE
AT
BALAJI NAGAR
NELLORE
Contact
Dr. B. CHANDRASEKHARAM,
M. B. B.S , D. O.
18-98-A, Balaji Nagar - 524002
TEL : 26174

రాజా ఆటో జెరాక్స్ (డే అండ్ నైట్)
RAJA AUTO XEROX (Day & Night)
5/805, స్టోన్‌హౌస్‌పేట (మిద్దెపైన)
(Near Ramavilas), Nellore-2
Phone: 24481, 27398 p p, Res. 24239.
కలర్ కాపీలు కూడా తీయబడును.
గమనిక: మావద్ద మాన్యువల్ జెరాక్స్ మిషన్ ఆపరేటర్లను ఉపయోగించుకొనబడదు

HOUSE FOR SALE
Two storeyed House north of Sai Baba Temple, is for sale. Interested parlies may please contact:
Dr N ANNA REDDY,
10, Montieth Road, Egmore,
MADRAS.

అశ్రుతర్పణం

మాకు ఆత్మీయులు, శ్రేయోభిలాషి
మూలగుంట నారాయణరావుగారు
(శ్రీ శ్రీ మూలగుంట వెంకటనారాయణగారి సోదరులు)
6-12-90 తేది నెల్లూరులో స్వర్గస్థులైనారు వారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుడ్ని మనసారా ప్రార్థిస్తూ

రెడ్డిపాళెం నెల్లూరు
10-12-90 తేది

రేపూరు హనుమంతరావు
రేపూరు రాధమ్మ

'సిరిమువ్వల సింహనాదం' చీకట్లోనే వుండిపోయిందేమి?

"రంగాకారకం" చిత్రాన్ని ఉత్తమ స్థాయి ప్రేక్షకులూ చర్చించవలసిన రీతిలో విశ్లేషించి, ఆ కళాఖండానికి పట్టం కట్టిన విమర్శకులూ, ఆ చిత్రాన్ని తీసిన దర్శకుడూ ఎంతో ప్రశంసలకు పాత్రులయ్యారు. ఆ చిత్రం ఆర్థికంగా కూడా ఘన విజయం సాధించింది. ఆ చిత్ర నిర్మాతలు ఆ విజయాన్ని ఆస్వాదిస్తూ, మరిన్ని మంచి చిత్రాలు నిర్మించడానికి ఉత్సాహపడుతున్నారు.

ఆ తర్వాత ఆ చిత్ర నిర్మాతలు, దర్శకుడు ఎన్నో ఆశలతో, ఆశయాలతో నిర్మించిన చిత్రం "సిరిమువ్వల సింహనాదం". ఈ చిత్రం ఎందుకో ప్రేక్షకుల మనసులను ఆకట్టుకోలేకపోయింది. ఈ చిత్రం ఎందుకు ఆకట్టుకోలేకపోయిందో ఎవరికి వారు ఆలోచించుకోవలసిన సమయం ఆసన్నమైంది.

ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ఆడకపోవడానికి కారణాలు ఏమిటో ఆలోచిస్తే, ముందుగా మనకు కనిపించేది ఈ చిత్ర కథ. ఈ కథ ఎంపికలోనే ఈ చిత్ర నిర్మాతలు పొరపాటు పడ్డారని అనిపిస్తుంది. ఈ కథ ఎంపికలో వారు ఎందుకు పొరపాటు పడ్డారో ఆలోచిస్తే, ఈ చిత్ర నిర్మాతలు ఈ చిత్రం ద్వారా ఏదో ఒక సందేశాన్ని ప్రేక్షకులకు అందించాలనే ఆలోచనతో ఈ కథను ఎంపిక చేసుకున్నట్లు అనిపిస్తుంది. ఈ చిత్ర నిర్మాతలు ఈ చిత్రం ద్వారా ఏ సందేశాన్ని ఇవ్వాలనుకున్నారో, ఆ సందేశం ప్రేక్షకులకు అర్థమయిందా లేదా అన్నది ఆలోచించుకోవలసిన విషయం.

ప్రెస్టేజ్ ప్రెషర్ కుక్కర్ గ్యాస్ రహిత

ఏ ప్రెస్టేజ్ ప్రెషర్ కుక్కరికి మార్పిడికి గ్యాసెట్ కాని పాపోలేని వి.ఎమ్ కంపెని ఒరిజినల్ గ్యాసెట్ కాని మీ కాలాన్ని రద్దుకు అదా చేసుకోండి! విశ్వాస రసీదు మా ప్రత్యేకం.

ఆర్. వి. ఆర్. ఎలక్ట్రికల్స్

18/77, అరవిందా
కావలి బస్టాండ్ - నెల్లూరు

In the Court of the 1 Addl Sub-Judge, Kurnool

S.C. 119/90

Bandoke Chandrasekhar -Plaintiff

Vs.

Yedamakanti Seetha Rami Reddy -Defendent

To,

Yadamakanti Seetharami Reddy, S/o Yadamakanti Balavenkata Reddy, Peeru Sab peta Village, Nandikotkur Taluk, Karnool Dt.

మీపై వాది దావాలో వసూలునిమిత్తం దావాదేయంగా మీకేదైనా ఆక్షేపణలున్న యెడల 28.12.98 లేదీ ఉ 10.30 గంటలకు మీరుగాని మీ తరపున గాని వకీలుద్వారాగాని హాజరై తెలుపు కొనేది లేనిచో దావా మీ పరోక్షమందు తీర్మానమగును

(కోర్టుదాని ఉత్తర్వుమేరకు)

A. Ramasubba Reddy
Advocate for Plaintiff

నెల్లూరు 1వ అదనపు డి. ము. కోర్టులో

O S. No. 1173/89

Indian Bank, Nellore, Represented by its Branch Manager- —వాది

యం. గంగయ్య మరియు ఇరువురు —ప్రతివాదులు

To

యం. రత్నరయ్య, S/o గంగయ్య, 10/284, సంతపేట, నెల్లూరు

నోటీసు

పై కోర్టు దావాలో నీకుగల ఆక్షేపణ ఉన్న 31-12-98 లేది పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరయి తెలుపుకోవలసినది. లేనియెడల నీ పరోక్షమందు తీర్మానింపబడును

—కొండూరు శేషారెడ్డి, వాది తరపు వకీలు

నెల్లూరు 1వ అదనపు డి. ము. కోర్టులో

S. C. No. 125/90

Indian Bank, Nellore Represented by its Branch Manager- —వాది

పులి లక్ష్మయ్య -ప్రతివాది

To

పులి లక్ష్మయ్య, S/o. సుబ్బయ్య, కొమరగిరి, ఇందుకూరుపేట మండలం, నెల్లూరు జిల్లా

నోటీసు

పై నెంబరు దావాలో నీకుగల ఆక్షేపణలను 28.12.98 లేది పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరయి తెలుపుకోవలసినది, లేనియెడల నీ పరోక్షమందు తీర్మానింపబడును

—కొండూరు శేషారెడ్డి, వాది తరపు వకీలు

తదిరి సబార్డినేట్ జడ్జి కోర్టులో

ఓ.పి నెం 6/90 ఓ.ఎస్ 118/87

అంగర్రాజు, వయ ... తదిరి హోదా

పి వెంకయ్యనాయుడు, వి వెంకటరమణయ్య, ఎక్జిక్యూటు చెల్లదు

—యాంటి ఫిక్సివ

పై పెండింగులో ఉన్న ఫిర్యాదు రద్దుకొరకు మీపిత్రు ప్రతివాదులలో ఈ క్రింది షెడ్యూలుదారులు ఆ స్థిని 28.1.91 లేది వేలమునకు కోరినారు. పైలేది పిగిలు 10.30 గంటలనుండి సాయంత్రం 5 గంటలలోగా సైకోర్టులో బహిరంగముగ వేలము జరుగును. కావ వలసినవారు పైలేదివ కోర్టుకు హాజరై కానవచ్చును

షెడ్యూలు:

అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా లేదివ పట్టణంగ్రామం పొలం వివరం:

1) స.ఖ. స.నం 1028 య 11.72 పై 4.771 హూరా
అసలు విలువ: రూ 1,90,000
డిక్రీ విలువ: రూ 10,000

2) స.ఖ. స.నం 1008 య 8.86 పై 1.860 హూరా
అసలు విలువ రూ 80,000.00
డిక్రీ విలువ రూ 4000.00

3) స.ఖ. స.నం 1007.2 య 1.01 పై 0.410 హూరా
అసలు విలువ రూ 20,000.00
డిక్రీ విలువ రూ 1,000.00

షరతు: వ్రస్తుతము 2, 3 ఆయిటములు మాత్రం యాంం వేయబడును

—జి వెంకటరమణ
డిక్రీ వకీలు

నెల్లూరు 1వ అదనపు డి. ము. కోర్టులో

S C No 56/90

Indian Bank, Nellore, Represented by Its Branch Manager -వాది

Vs

షేక్ మాబాషా -ప్రతివాది

To.

షేక్ మాబాషా, W/o. అబ్దుల్ సలార్, కటారిపాళెం, నెల్లూరు

నోటీసు

పై నెంబరు దావాలో నీకుగల ఆక్షేపణలను 28.12.98 లేది పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరయి తెలుపుకోవలసినది. లేనియెడల నీ పరోక్షమందు తీర్మానింపబడును

—కొండూరు శేషారెడ్డి, వాది తరపు వకీలు

నెల్లూరు 1వ అదనపు డి. ము. కోర్టులో

S. C. No 119/90

Indian Bank, Nellore, Represented by its Branch Manager -వాది

పోట్లూరు శ్రీనివాసులు -ప్రతివాది

To.

పోట్లూరు శ్రీనివాసులు, S/o. కొండయ్య రామరంద్రపురం, అల్లూరు, నెల్లూరుజిల్లా

నోటీసు

పై నెంబరు దావాలో నీకుగల ఆక్షేపణలను 31-12-98 లేది పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరయి తెలుపుకోవలసినది, లేనియెడల నీ పరోక్షమందు తీర్మానింపబడును

—కొండూరు శేషారెడ్డి, వాది తరపు వకీలు

కవిహృదయాలు

మంత్రి జనార్దన్

ఉత్తరప్రత్యుత్తరాలకే పరిమితమైపోతావు,
కళ్ళుగప్పుతావు కాంగ్రెసుంది
నీకు యిరవుగానొకటి కాంగ్రెసుసంస్థ
మంత్రివర్యా! వేయిమాటలేల!

కాంగ్రెసులో నీవు బయటపాట్లు కాంగ్రెసు
సిద్ధికాకకు తామ బతికెబయట్లు
అన్నియున్నిగావు అబ్బాయి ఏమందు!
పల్లెటూరివికి ప్రతిదినమును

మంత్రులై యిన్నాళ్ళు
మాటుండు, పలుకుండు,
పెరిగినావొట్టి పెద్దదొర్తి
ఎందువలనో తెలియలే యీరెండు గవిపీల
మంత్రిగాడు! నీ కవనశక్తన్న!

ఆనం నంజీవి

పాతకాసనింక పట్టపేరిస్తుంది
నిన్ను సంజీవరెడ్డి! నిద్రిలోన
రాత్రివగల వాడెరెండి కాంగ్రేసుంది
పర్వేదేవి తీరా వొరిగేదేంది!

మానవులు, దానవులు

మానవుల కాండరేమో
దానవుల పోయిరి రో గరాచరులకి!
మానవుల కాదరేమో
దానవుల వేనోళ్ళ రాళ్ళపోయిరి!

నాగరికము, నాజూకు

సూటుబూటువేషం పాటుబడ్డపని
కళ్ళకోయరెట్లు కట్టదాని
నాటి నాగరికము నాజూకు తెరిగింద
వొద్దుపట్టుబట్ట పోస్తమువకు!

ఎందుకోయి శస్త్రం! ఎగతాళిపేస్తన
నన్నకాని వనిని నన్నుజూడ!
పట్టుకుందివర్రి పాతుస్వర్ణాస్త్రము
కడుపుకుంటె తిరిగి కడలిపోరు!

ప్రశ్న, జవాబు

లేనివంన నీవు లేకాంతముదాకా
పూలపత్రికెన్ని పూజలెయను
ఏమిరవ్వజేసె ఎంతగ్గరాదాకా
కాళ్ళయిత్తుకూటు కకనక!

నక్సలైట్లు

నక్సలైట్లతెరవ నానాట తెరిగింది
ఎందువలన? వీరికేమిదెలుసు,
నీవు నక్సలైటి వని నిన్నమొన్నదాకా
మనసుమూర్ఖుతున్న మానుకున్న!

సింహపురి

(4 వపేజి కొరవ)

గావించి సకల ఎత్తడ్య తెరాన్ తాపీని నెల్లూరు మున్సిపాలిటికి పంపించారు. కాని మున్సిపాలిటీ ఆ గదుల నిర్మాణానికి ఎస్టిమేట్లు తయారుచేయించకుండవేమోకాకుండా ఆ విషయం మున్సిపల్ కౌన్సిల్ ముందు కూడా పెట్టలేదు. ఆంటే ఆ నిధులను ఒకటిగా మరేదో కార్యక్రమానికి వినియోగించు కున్నారన్నమాట. ఎవరి వత్తిడి వల్లనో వీమో ఆ విషయాన్ని సెప్టెంబరు 28 లేది ఆమోశానికి కౌన్సిల్ముంతుంచాడు. అత్యావశ్యకంగా ఏస్టిమేట్స్ తయారుచేసే చెక్నికల్ కాంక్షకోసం నెల్లూరుజిల్లా. ఇ.ఇ పంపలేదు. దీనిపైకూడా ఆంధోళన కాగా ఎట్టకేలకు నవంబరు 29 లేది చెక్నికల్ కాంక్షకు పంపారు. కాని స్ట్రూక్చనీ ధర్తీలు చెల్లించలేదు; దీన్ని దిండర్ల కాపీతో చేర్చలేదు. తీరికి మోక్షం కంగారుగానికి ఇంకొకకాలం పట్టుతుంటో మున్సిపల్ కౌన్సిల్‌కారికే తెలియాలి. పాత కాల గదుల నిర్మాణానికని మంజూరైన నిధులను వేరేపనులకు మళ్ళించడం దుర్వినియోగం క్రిందకు రారా? ఇది మంచిని అనుకుందా? దేనిదు వరమిచ్చినా హూకారి వరమివ్వలేదనడం ఇటువంటిదేకదా!

మనిషికోకోట మనసొకోట అన్నమే దానికి నిదర్శనం శ్రీ గూడవరపు సీతా రామిరెడ్డి. ఆరను నెల్లూరుకు పీ ర్కొంటా రెపై ప్రైవాదాలు నిరాసీ అయిపోయా నాడు. విశ్రాంతి జీవితాన్ని గడుపు తున్నాడు. కానీ చుప్పయి నంటైనీళ్ళుగా ప్రజాసేవకు అలవాటుపడిపోయిన ఆ జీవిని విశ్రాంతిసుకోమంటే వీసుకుం టుందా? అందువల్లనే మనిషి అక్కడ వున్నా ఆతని ధ్యానం నెల్లూరుపైనే, ప్రశ్నేకించి తాను మాతు నాలుగసాళ్లు మున్సిపల్ కౌన్సిలుగా పాల్గొనిన్నా పవిత్రమైన తనవాళ్లు పీఠనే! ప్రాథమిక పాఠశాలా గదుల నిర్మాణానికి మంజూరు చేయించిన వి ధి ఆగతి ఆనిర్మాణాలుండే ఆ పైస్కూళ్ళకు సంబంధించే మరొక కార్యక్రమాన్ని చేపట్టాలు పైస్కూళ్ళకు లైబ్రరీ, లేబరేటరీ గదుల నిర్మాణానికి; రూపుదాల్చి పా

శశాంక రేఖలు (4 పేజీ తరువాత)

మట్లాడిన రెండు మాటలు అమె ఉదార భావాన్ని సూచించాయి. అవి ఆ యువ హృదయాన్ని నింపినాయి, అందుకే సన్నివేశగమనశక్తి, కవితాగంధ సత్తాను తెల్పుతుంది. ఒక విద్యార్థినితో సంభాషణే "భలేష్టం ఆట". మరొక సంఘటనా వర్ణన. ఇందులో కూడ సంభాషణా చాతుర్యాన్ని మనము చూడగలం.

ఆత్మీయుల మరణం ఎంత బాధిస్తుందో అంత ఉత్తేజపరుస్తుంది. గతించిన వారి విద్యా త్యాగ సంకల్పాలను ఆధారంచేసి కొని సత్కార్యాలు దానధర్మాలు చేసేవాళ్ళు వున్నారు. శ్రీ వై. వి. రెడ్డిగారిని దృష్టిలో పెట్టుకొని, వారి కుమార్తె స్మృత్యంకితముగా ప్రతియేట జరిపే సభాసమ్మానాలకు అభినందనయే "ఆత్మీయుల మరణం" అనే వచన కవిత "మృతి స్మృతియై చిర సంధ్యాదీపమై అక్షరోత్సవ మంటపంలో సాహిత్య పోషణతో వెలుగుతున్నది" అని విశ్లేషించడం గొప్పవిషయం. ఇటువంటిదే దుగ్గిరెడ్డి కమలమ్మ "వారి నది స్మృతియై కావ్యసంపదగా మారింది" అని సిరాజనా లిఖ్యారు. వారి సన్నిహితవ్యక్తుల బాధలో పాలుపంచుకొని ఓదార్పుకే ఈ రేఖా చిత్రాలు రెండూ గీయబడ్డాయి.

వీరు వ్రాసిన వచన ముక్తకాలలో అపార సాహిత్య సేవచేసిన వారికిని, కవితారామ్యాలను సూర్చిన దుష్యంతులకు, ప్రజాస్వామ్యానికి అపూర్వ దృష్టాంతంగా చెప్పదగిన [illegible] సముచితరీతిలో [illegible] ఘటించారు.

వారిరే నిజద్వేశ భావవిహారాలుగా పేర్కొన బడిన కొన్ని వచన ఖండికలు ఆహ్లాదాన్ని కలిగిస్తూ ఆలోచన రేకెత్తిస్తాయి.

"సమతా సంహారాలు" అనే వచన ఖండికలో మానవుడికి లేని మానవుడిపై శ్రద్ధ, కరుణ లేదు అని విచారం వ్యక్తం చేస్తారు. అహంబ్రహ్మ అనే వేదాంతాన్ని తప్పించే మానవుడు చేతులను రక్తంలో ముంచుతున్నాడని బాధను వ్యక్తం చేస్తాడు. వెర్రుడు చింతించదమేనా అహం బ్రహ్మ అనే మానవుడు చేయవలసిన పని అని బాధపడతారు. ఈ ఖండిక మనలో ఆలోచనను తప్పక రేకెత్తిస్తుంది. ఉపదేశాత్మకమైన ఖండికలతోపాటు భక్తియుతమైన ఖండికకూడా ఈ కావ్యంలో చేరపోలేదు. "ఎందరో చతుర భాషిణులు అందరికి పరిరంభణాలు" అనేది రెడ్డిగారికి కృష్ణతత్త్వముపైగల మక్కువకు ప్రతిబింబముగ వెలిసినది. 'బాల్య కృష్ణుని' సరస సల్లాప సతులకు హాజరగు వాడు చిన్న ప్రవృత్తుం వారు. వివిధ అనురాగాలతో శ్రద్ధతో ప్రేమ కర్పూరమును మది పళ్లెరములో వెలిగించుకొని వస్తారు. వారు స్త్రైణులు కారు. అభిమాన ఆత్మీయులు "అరతుర భాషిణులకు అసల్లాపినటవడరు అనురాగ భ్రాంతిని కలిగిండు నాగరుడు". ఈ రచన శైలిగమనిస్తే అమలిన గోపికా శృంగార భక్తి మనకు ద్యోతకమౌతుంది కృష్ణతత్త్వాన్ని ఔపోసనపట్టినగాని పై విధంగా వ్రాయ వీలుకాదు.

ద్యోతక్రష్ణ [illegible] భావ్యానికి నిండుదనం చేకూర్చే అంకుశే సత్య సత్యతో ఉన సంగతులను కూడా కవి చెప్పినారు. ఇటువంటిదే స్వల్ప [illegible] అనే ఖండిక. 18వ తేదీలో కాంగ్రెస్ పిలుపున ఐదివరుకు [illegible] ఏమైపోయేవాడినో; [illegible] ఏమైపోయేవాడినో [illegible] ఇది చిన్న విషయమే అయినా ఆలోచనాత్మకమే.

ప్రతిబాదితివిధంలో ఇద్దే జనగుడుంటాయి.

"పీరు గోపాలరెడ్డి

"విపరీతాల వింత" అనేది బావాంతో పోలాడిన తేలికయైన ఆట చూడండి.

మద్రాసులో, కర్నూల్, ఢిల్లీలో
ధనపాలుడుగ,
ఉత్తరప్రదేశ్‌లో రాజ్యపాలుడుగ
వుండినాను
ఎన్నడూ గోవుం మేపలేదు"
"ట్రాన్స్‌పోర్ట్ మంత్రిగా వ్యవహరించా
ఈనాటికి మోటార్ డ్రైవింగ్ చేతకాదు"

ఈ క్రీడను చూస్తుంటే నవ్వురాక మానదు.

"రణరంగ లో శత్రువును, పదవి మండపంలో చుట్టాలను స్నేహితులను దూరంగా వుంచుటే శ్రేయము". అట్లే ఒక్కొక్క సందర్భంలో వారుచెప్పే నిర్వచనం ఆలోచనామృతము శిల్పాన్నిగూర్చి వారి నిర్వచనం చూడండి. "స్మృతి విస్మృతి లోనికి దిగజారకుండా ఆపే ఆనకట్ట శిల్పము". సామాజిక స్పృహ అనే పదానికి సాటిగ సౌందర్య స్పృహ అనే పదాన్ని వాడారు. "సామాజిక స్పృహతో వస్తువుం తేమిని వర్ణిస్తారు" మేము కవిమి గూడ వర్ణిస్తాము అందుకే మాది సౌందర్య స్పృహ. ఈ తర్కము ఆలోచన రేకెత్తిస్తుంది. "ఎందరో చతుర భాషిణులు"లో ఈ పదపోకడలు చూడండి: "ఏకాంత తిమిరాంతలో మనోరంగంలో కోర్కెలతో పోరు బలసత్తి అనిద్రాముద్రలతో నిరీక్షాంతములైన మ్లానముఖాలతో నిస్పృహాయులుగా కన్పించెరు".

వయస్సు నీడలు పొడగసుకున్నను కవితా వ్యాసంగము కొనసాగించుచు సహృదయుల మన్ననలు పొందుతున్న గోపాలరెడ్డిగారు ధన్యులు. ★

చిత్రసమీక్ష

(7వ పేజీ తరువాత)

కాక మరిరెండు ముఖ్యపాత్రలు కనిపిస్తాయి అందులో ఒకటి విద్యార్థి నాయకుడు రవి (రాజేష్) రెండోది వచ్చిరక్తం పారించే హంతకుడిపాత్ర (విద్యాసాగర్) రాజేష్ విద్యాసాగర్‌లు ఈ పాత్రల్లో ప్రేక్షకుల దృష్టిలోనిల్చిపోయేట్టు గొప్పగానటించారు. భానుచందర్, కోట శ్రీనివాసరావులు మామూలు పాత్రలతో మామూలుగానే నటించారు. డి యస్పీ భార్యగా యమున నామమాత్రం హీరోయిన్‌గావుంది.

ఏల్చూరి వెంకటరావు రుచికైనమాటలు చిత్రానికి జీవంపోలాయి. వేటూరి పాటల్లో ప్రత్యేకతలేదు శ్రీధర్‌రెడ్డి ఫోటోగ్రఫీ బాగుంది. గమనించవలసినవిషయమేమంటె టైటిల్సువేసేటప్పుడు నేపధ్యసంగీతంలేదు. నిశ్శబ్దంగాసాగిపోతాయి. చిత్రంలోమిగతా దృశ్యాల్లోగూడా నేపథ్యసంగీతంపేర అనవసరమైన శబ్దాలు వినిపించలేదు. దర్శకుడు, రాజ్-కోటిలను అదుపులోవుంచి పరిమిత పరిధిలో సంగీతం ఇప్పించారు. విన సొంపుగా వుంది. ★

సినిమా

(7వ పేజీ తరువాత)

చేయుంగా పాటుపడుతుందిసీ మాజీప్రధాని వి. పి. సింగ్‌తోపాటు ఎన్నో శ్రీరంగ సీతులు పర్కిచ మాజీ సమాచారశాఖ మంత్రి పి. ఉపేంద్ర చేసిన అప్పిరా ఇన్నో ఇటీవల వెలుగులోకి వచ్చాయి. తరుచు ఎన్. టి. ఆర్ నటించిన సినిమాలను దూరదర్శన్‌లో ప్రసారం చేయ

కూడదని వీలు కల్పించడమే కాకుండా 'చిత్ర అవార్' లో ఎన్. టి. ఆర్ పాల్గొన్న పాట సన్నివేశం పిరిగా వుండేలా చూసుకున్నారు. ఎన్. టి. ఆర్ కు ప్రసంగాలు తయారు చేసియిచ్చే ఓమ్మక్తి హైదరాబాద్ దూరదర్శన్‌లో వార్తలు చదివడానికి ఇద్దే ఎంపిక అయ్యారు. కాంగ్రెస్ (ఐ) పార్లమెంట్ సభ్యుడు, హీరో కృష్ణ చిత్రాలు దూరదర్శన్‌లో జాగాగగ్గించాలని ఉపేంద్ర ఆదేశాలిచ్చారట. కాంగ్రెస్ (ఐ) నిర్వహించిన సద్భావనాయాత్రను హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం ప్రసారం చేయకుండా ఆపేసింది. జాతీయ చిత్ర పరిశ్రమాభివృద్ధి మండలి కాంట్రాక్టులు తెలుగుదేశం మద్దతుదార్లకు పక్షపాతంగా ఉపేంద్ర కృషిచేశారు. ఎన్. సుబ్బారావు అనే ఆయన మిత్రునికోసం దూరదర్శన్‌లో జాయింట్ డైరెక్టర్ అనే పదవిని సృష్టించారు. ప్రాంతీయ సెన్సార్ బోర్డులను పునరుద్ధరించి తెలుగుదేశం సభ్యులతో ఆంధ్రప్రదేశ్ సెన్సార్ బోర్డును నింపేశారు. అక్టోబర్ 28 నుండి నవంబర్ 8 లోగా ఫ్రంట్ ప్రభుత్వం ఎలాంటి విధాన నిర్ణయాలు తీసుకోకూడదని రాష్ట్రపతి ఆదేశించినా, దాన్ని ఉల్లంఘించి ఉపేంద్ర పలు నిర్ణయాలు తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని, వాటిపై విచారణ జరపాలని కాంగ్రెస్ (ఐ) పార్టీ ప్రతినిధి వి. ఎన్. గాడ్గిల్ కోరారుకూడా.

"స్టూవర్టుపురం దొంగలు"

పుట్టుకతో ఎవరూ దొంగలు కారు. కొందరు స్వార్థపరులవల్లో, అవినీతిపరులవల్లో, సమాజంచేతో దొంగగా మార్చబడతారనే చిత్రకథాంశంతో రూపొందింది "స్టూవర్టుపురం దొంగలు" చిత్రం. 1941లో స్టూవర్టుపురం అనే గ్రామం ఏ కారణాలవల్ల ఏర్పడిందోకూడా ఈ చిత్రంలో చెప్పబడింది. భానుచందర్, లిజి, వైజయంతి, దగ్గుపాటి రాజా, నాజర్, రాజేష్, వేలు, జనార్ధన్, బాబూమోహన్, త్రిపురనేని వరప్రసాద్, చరణ్ రాజ్, పద్మ, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, డిస్కో శాంతి, మాస్టర్ వేణుగోపాల్, మాస్టర్ సురేష్ నటించారు. సంగీతం: రాజ్-కోటి, మాటలు:సత్యమూర్తి కెమెరా:ఎస్.గోపాలరెడ్డి దర్శకత్వం:సాగర్. త్వరలో విడుదలయ్యే చిత్రమిది.

'స్టూవర్టుపురంపోలీస్‌స్టేషన్'కు ముగ్గురు రచయితలు

సీరియల్‌గా పాఠకులను ఆకట్టుకున్న "స్టూవర్టుపురం పోలీస్ స్టేషన్" కు కథకుడు యండమూరి వీరేంద్రనాథ్ అయితే, స్క్రీన్‌ప్లేను పరుచూరి బ్రదర్స్, మాటలను ఎం.వి.ఎస్. హరనాథరావు వ్రాయడం విశేషం. చిరంజీవి, విజయశాంతి, నిరోషా, సత్యనారాయణ, గొల్లపూడి, శరత్‌కుమార్, కోట శ్రీనివాసరావు, కవితాల దేవదాస్, బ్రహ్మానందం, మోహన్ రాజ్, బాబూమోహన్, అన్నపూర్ణ జ్యోతిపాల్గొన్నారు. సంగీతం: ఇళయరాజా. దర్శకత్వం: యండమూరి వీరేంద్రనాథ్. ఈ చిత్రం సంక్రాంతికి విడుదలవుతుంది.

తమిళనాడులో 'డిష్ - అంటెనా' నిషేధం

తమిళనాడులో 'డిష్ అంటెనా' మూలంగా సినిమా చిత్రాలను ప్రదర్శించడం చట్టవిరుద్ధమంటూ తమిళనాడు పోలీస్ డైరెక్టర్ జనరల్ పి. దురై ఇటీవల ఒక ప్రకటన చేశారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రదర్శించేవారిపై కఠినచర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరిక చేశారు. కాని, మదరాసులో డిష్ అంటెనాల సంఖ్య అంతకంతకు ఎక్కువవుతూనే వుంది. ★

ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ మున్సిఫ్ కోర్టులో

E P No 132/87

O. S No 536 74

కె. రామసుబ్బయ్య 67 సంవత్సరాలు తండ్రి పేరు. చిన్న పెద్ద కటసుబ్బయ్య ప్రొద్దుటూరు టవున్ —డి హో

షేక్ కడప మున్నీరు మహమ్మద్ వయస్సు 37 సంవత్సరాలు తండ్రి ఖాజాహుసేన ప్రొద్దుటూరుటవున్ — జె డి ఆర్ నెం 2

ఈ నెంబరులోని జె డి ఆర్ నం 2 తాలూకు క్రింది షెడ్యూలుదాఖలారామును డిక్రీ దారీ క్రి.డ 27-12-90 వ తేది పై కోర్టువారి ఎదుట 10-30 గంటలకు యాలం జరుపబడును, సవాలుదార్లు ఎవరైనను సవాలులో పాల్గొని సవాలు చేయవచ్చును

—షెడ్యూలు—

కడప డి॥ ప్రొద్దుటూరు సబ్ డి॥ ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోచేరిన ప్రొద్దుటూరు టవున్ మెయిన్‌బజారుపేటలోవుండె రెస్పాండెంటు జె డి ఆర్ తాలూకు డోర్ నం. 18/88 గల రూఫు చెక్కబండి వివరం: తూర్పు: బజారురోడ్డు, పడమర: డైరెక్టుగా జె డి ఆర్ సొంత యిల్లు, ఉత్తరం: సొంతరూం-జె డి ఆర్ తాలూకు దక్షిణం: జె డి ఆర్ రూం. ఈ లోపైన తూర్పు పడమర పొడవు 30 అడుగులు తేక 10 గజములు లేక 9.14 మీటర్లు ఉత్తర దక్షిణం వెడల్పు 8 అడుగులు 2⅔ గజములు లేక 2.51 మీటర్లు యిందుకు సంబంధించిన తలుపులు ద్వారబంధములు యావత్తు యిటుమెంటు హక్కులతో సహా

డి హో విలువ రూ 15, 000/-

అమీనా విలువ రూ 90, 000/-

వరా: సవాలుదార్లు పై యింటికి కట్టవలసిన యింటిపన్ను మొత్తం రూ 668-92 అరు లోబడి యాలం పాడవలెను

వి. నాగేశ్వరరావు,
డి హో తరుపు అడ్వకేటు,
ప్రొద్దుటూరుటవున్

కదిరి సబార్డినేట్ జడ్జి కోర్టులో

E P 4/90 O S 112/87

ఆంధ్రాబ్యాంకు, కదిరి -డి హో

పి హనుమంతరెడ్డి, సి అప్పారావు -జెడ్జిమెంటుడెట్టార్లు

—యాలం ప్రకటన—

పైనెంబరుతో డిక్రీహోల్డరు తనబాకీ రాబట్టుకొను నిమిత్తము ప్రతివాదుల తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తిని 28-1-91 తేది యాలమునకు కోరినారు పైతేదీన పగలు 10-30 గంటలనుండి సాయంత్రం 5 గంటలలోగా పై కోర్టుతో బహిరంగ వేలము జరుగును కావలసిన వారు పైతేదిన కోర్టులో హాజరై కొనవచ్చును

షెడ్యూలు:

అనంతపురం రి డి కదిరి సబ్ డివిజన్ చేరిన పట్నంగ్రామం పొలం వివరం:

1) సఖ సనం 1028 య 11-79 హె 4.771 పూరా

అమీనా విలువ	రు 1,60,000.00
డి హో విలువ	రు 10,000.00

2) స ఖ. సనం 1008 య 8.86 హె 1.859 పూరా

అమీనా విలువ	రు. 60,000.00
డి హో విలువ	రు 4,600.00

8) స ఖ స, నం 1007-2 య 1.01 హె 0 410 పూరా

అమీనా విలువ	రు 30,000.00
డి హో విలువ	రు 1000.00

వరా: ప్రస్తుతము 3వ అయిటముమాత్రం యాలం వేయబడును

—టి. వెంకటరమణ,
డి హో వకీలు

నెల్లూరుజిల్లా గ్రామ స్వరాజ్య సంఘం, కందుకూరు

గొప్ప తగ్గింపు 30%

క్రిస్‌మస్, సంక్రాంతి, పండగల సందర్భముగా ఖాదీ వస్త్రముల పై రూ 1-కి 0-30 పైసలు రిబేటు, 10-12-90 తేదినుండి 18-1-91 వరకు ఇవ్వబడును.

సిల్కుపై 15%, పాలిస్టరు పై 25% రిబేటు ఇవ్వబడును.

గమనిక: నెల్లూరుటవునులో గవర్నమెంటువారిచే అనుమతిపొందిన ఖాదీ బాండారు ఇది ఒక్కటేనని గమనించగోరుచున్నాము.

మేనేజరు,
ఖాదీభాండారు, కాపుపేట,
అలంకార్‌లాడ్జి ఎదురుపేట, నెల్లూరు-1

మిల్ లీజుకు

చిన్న రైస్‌మిల్ లీజుకు ఇవ్వబడును.

Penchala Reddy
8th Cross second lane
Sai Krishna nilayam
Postal Colony, NLR-4

అమ్మబడును

1) బాలాజీనగర్‌లో 4" అం॥ స్థలం, 2) సరస్వతి నగర్‌లో 88 అంకణములవి 8 ప్లాట్లు, 3) ఫ్యాక్టరీలకు రైసు మిల్లులకు నీటివసతిగల భూమి య 1-50 ట్లు 4) కమర్షియల్ షాపులు 2 బాడుగకు గలవు. 5) కమర్షియల్ షాపులు 20 సేల్సు. 6) నర్సింగ్ హోములకు బిల్డింగులు సంప్రదించండి.

వి. ఆర్. ట్రేడ్‌లింక్స్
16/448, ఎ. సి. అగ్రహారం,
ట్రంకురోడ్, నెల్లూరు. ఫోను: 38880

అమలాపురం ప్రిన్సిపల్ డి॥ ము॥ కోర్టులో

E. P 126/88 O. S. 256/84

దుప్పూరి సత్యనారాయణమూర్తి. -వాది (డిహో)

Vs

సుంకర గవరమ్మ -ప్రతివాది (జెడి)

...వేలం ప్రకటన...

ఈ నెంబరు ప్రతివాది ఇవ్వవలసిన పై నెంబరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు ప్రతివాది తాలూకు ఈ క్రింద తెలియపరచిన స్థిరాస్తి 30-1-91 తేదీ ఉదయం 11 గంటలు లగాయతు వేలం వేయబడును. పాట షరతులు వగయిరా వాది అడ్వకేటు గారివల్ల తెలిసికోవచ్చును

...ఆస్తి షెడ్యూలు...

తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం గ్రామం తాలూకు తిరాయితీ పల్లం-

1) రీ॥ స॥ నెం. 879/1 కు పూరా ఎ 5-83 ట్లలో ఉత్తరంవైపు – 2-89 ట్లు హె 0-976 ద్లకు హద్దులు- (తూ) నంద్యాల మాజీ గోన్కల భూమి (ద) ఈ నెంబరులోని భూమి (ప) గంపెట్ల బోడన్న గారి భూమి (ఉ) రీ॥ స॥ 887/5, 887/8 భూములు

2) తిలో రీ॥ స॥ నెం 830/5 పూరా య 0-98 సెంట్లు హె 0-878 ద్లు

—జయంతి సత్యనారాయణమూర్తి,
డిక్రీహోల్డర్ అడ్వకేటు

నిర్యాణం



నెల్లూరు జిల్లా ప్రముఖ మైకా మైనర్,
మా అభివృద్ధికి కారకుడు

శ్రీ దొడ్ల నారపరెడ్డిగారు

గూడూరు

1-12-90 తేది సూర్యోదయాత్పూర్వం
పరమ పదించారు. వారి ఆత్మకు చిరశాంతిని
ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ, వారి ఉత్తరక్రియలు

19-12-90 తేది బుధవారం-నిలుపు

20-12-90 తేది గురువారం-శిలోద్వాసన

గూడూరు, నెహ్రూనగర్‌లోని మా స్వగృహమున జరుగును. బంధు మిత్రులు తెలియగోరుతాము.

దొడ్ల సరోజనమ్మ
భార్య

దొడ్ల సుకుమార్‌రెడ్డి
కుమారుడు

Edited, Printed & Published by N. Dalendra Prasad at the Zamin Ryot Press, - Nellore